www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 సెప్టెంబర్ 2023
5
వైఎస్ఆర్

రోడ్డు వెడల్పు పనులు పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థకమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్లో భాగంగా మంగళవారం నగర అభివృద్ధిలో భాగంగా మాసాపేట, దేవుని కడప, గోకుల్ లాడ్జ్ రోడ్డు, అంబేద్కర్ సర్కిల్ వద్ద నుంచి వై జంక్షన్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. మాసాపేట రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా వర్షపు నీరు సజావుగా వెళ్లడానికి లెవెల్స్ ఆధారంగా కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. డివైడర్ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఆయా మార్గాలను త్వరలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేవుని కడప రోడ్డు లో పనులను పరిశీలించారు. అనంతరం డ్రైనేజీ పై స్లాబ్ వర్క్ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఆదేశించారు.

'ఎర్ర' సంపదకు కౌంట్‌డౌన్

మోడువారిన ఎర్రచందనం అడవులు
భారీగా ఎల్లలు దాటిన సరుకు
బీట్ రిపోర్ట్స్ గాలికి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

ఎర్రచందనం అడవులు కౌంట్ డౌన్ అయ్యాయి. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలతో పాటు నెల్లూరు, కర్నూలు జిల్లాలో కూడా కొంత మేరకు విస్తరించిన ఎర్రచందనం అడవులు స్మగ్లర్ల గొడ్డలి పోటుకు అంతరించి పోయేదిశకు చేరుకున్నాయి. శేషాచలం పాలకొండలు, లంకమల, నల్లమల అడవుల్లో ఉన్న ఎర్ర అడవులు కనుమరుగవుతున్నాయి. దాదాపు ఐదేళ్లకే 80 శాతం నాణ్యమైన సంపద స్మగ్లర్ల గొడ్డలి పోటుకు గురై ఎల్లలు దాటిందని చెప్పుకోవచ్చు. అటవీ శాఖకు చెందిన కొందరు సీనియర్ అధికారులే ఎర్రచందనం అడవులు మాయమవుతున్నాయని, ఇప్పుడు క్వాలిటీ కలిగిన ఎర్రచందనం చెట్లు కనిపించడం గగనంగా మారిందని మాట్లాడుకోవడం చూస్తే భవిష్యత్తులో పూర్తిగా కనుమల అవుతాయా అన్న ఆందోళన తప్పడం లేదు. నరికేసిన మొద్దుల నుంచి మళ్లీ చిగుళ్లు వచ్చి చెట్లు అయితే తప్ప మరో రెండు, మూడు దశాబ్దాలు నాణ్యమైన ఎర్రచందనం గగనమనే వాదన వినిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో టన్ను రెండు కోట్ల రూపాయల కాసులు కురిపించే ఎర్రచందనం కనుమరుగు కావడం రాయలసీమ, నెల్లూరు వాసుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

1.90 లక్షల ఎకరాల్లో ఎర్రచందనం

రాయలసీమ జిల్లాల్లో ఐదు లక్షల ఎకరాల్లో అడవులు విస్తరించి ఉంటే ఇందులో ఉమ్మడి కడప జిల్లాలో 2.70 లక్షల ఎకరాలు అడవులు ఉన్నాయి. ఇందులో 1.90 లక్షల ఎకరాల్లో అత్యంత విలువైన ఎర్రచందనం అడవులు విస్తరించాయి. ఉమ్మడి జిల్లాలోని శేషాచలం, పాలకొండ, లంకమల తో పాటు కొంత భాగం నల్లమల ఫారెస్ట్ లో కూడా ఎర్రచందనం విస్తరించి ఉంది. ప్రపంచంలో ఎక్కడ కూడా దొరకని ఈ ఎర్రచందనం ఈ ప్రాంతానికి మాత్రమే ప్రత్యేకం ఎర్ర అడవులను టార్గెట్ చేసిన స్మగ్లర్లు వంజా విసిరారు. రెండు మూడు దశాబ్దాలుగా దొరికిన కాడికి నరికి తరలించారు. ఇప్పుడు చెట్లు అంతరించే దశకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది.

యథేచ్చగా ఎల్లలు దాటిన దుంగలు

2011-12 నుంచి 201516 వరకు యథేచ్చగా ఎర్ర దుంగలు ఎల్లలు దాటాయని అటవీశాఖ అధికారుల రికార్డులు చెబుతున్నట్లు సమాచారం. అప్పట్లో 10 సార్లు స్మగ్లర్లు అడవుల నుండి ఎర్ర దుంగలను దాటిస్తే ఒకటి రెండుసార్లు మాత్రమే పట్టుకోవడం జరుగుతూ వచ్చింది. అప్పట్లో అధికారుల కళ్లుకప్పి వీటిని తరలించడం జరిగిందా? కొన్నిచోట్ల వీరు చూసి, చూడనట్లు వ్యవహరించారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా తమిళ స్మగ్లర్లు, కూలీలు,వారికి ఈ ప్రాంతం నుంచి సహకరించే వారు ఎర్రచందనం అడవులు నరికి తరలించడంతో ఇప్పుడు ఎర్రచందనం చెట్లను వెతుక్కునే పరిస్థితి దాపురించిందని చెప్పవచ్చు.

బీట్ రిపోర్ట్స్ గాలికి?

అటవీశాఖ సర్కులర్ నెంబర్ 1395 ప్రకారం ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి ఆయా బీట్ల పరిధిలో ఒక్కొక్కటి బట్టి తనిఖీలు చేసి ఎన్ని చెట్లు ఉన్నాయి. ఏ ఏ రకం చెట్లు ఉన్నాయి. వాటిలో ఎన్ని నరికేశారు, ఇప్పుడు ఎన్ని చెట్లు ఉన్నాయి. ఇలా లెక్క పక్కాగా రాసే అవకాశం ఉంది. ఈ ప్రకారం బీట్ రిపోర్ట్ తయారు చేస్తూ వచ్చి ఉంటే ఎర్రచందనం చెట్లు ఎన్ని ఉన్నాయి, ఎన్ని నరికేశారు అనే వివరాలు ఎప్పటికప్పుడు అటవీ అధికారులకు అందుబాటులో ఉండేవి. అయితే ఆ సర్కులర్ నిబంధనలే గాలికి వదిలేసినట్లు చెప్పుకుంటున్నారు. అసలు ఎర్రచందనం సంపద ఈ మేరకు ఉంది, ఎంత మేరకు అంతరించింది అనే సరైన లెక్కలు అటవీశాఖ దగ్గర లేనట్లు సమాచారం.

చెట్లు లేకే తగ్గిన తాకిడి

ఇటీవల ఎర్రచందనం స్మగ్లింగ్ పెద్దగా కనిపించడం లేదు. అటు పోలీసు, అటవీ శాఖ అధికారులు ఎర్రచందనం రక్షణ కోసం చేపడుతున్న చర్యల్లో భాగంగా స్మగ్లర్లపై నిఘా ఉంచినా పెద్దగా పట్టుపడడంలేదు. నామమాత్రంగా కేసులు నమోదవుతున్నాయి. ఎర్రచందనం స్మగ్లర్లు తగ్గడం కాదు, స్మగ్లింగ్ లేకుండా అరికట్టామని అనుకోవడం సరి కాదనేది భావన వ్యక్తమవుతోంది ఎర్ర అడవుల్లో ఎక్కువభాగం నాణ్యమైన చెట్లు లేకపోవడం వలన స్మగ్లర్లు తగ్గారని వాదన వినిపిస్తోంది. గతంలో పోలీసులు, అటవీ శాఖ అధికారులు నిఘా పెడితే స్మగ్లర్లు మరోవైపు నుంచి అడవుల్లో దూరేవారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకపోవడానికి కారణం అడవుల్లో సరుకు లేకపోవడమేనని చెప్పుకొస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారిస్తే మోడి వారిన మొద్దుల నుండి చిగురించే ఎర్రచందనం మొక్కలను కాపాడుకోవచ్చు.

కస్టమర్ సేవలతో నిలువు దోపిడీ

'రబీ' కోసం రైతులు ఆశగా ఉన్నారు
25న కలెక్టర్ ఎదుట 'ధర్నా'ను విజయవంతం చేయాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కుల్ని వైసిపి ప్రభుత్వం హరిస్తుంటే అధికారులు వంత పాడుతున్నారని, గడిచిన 'బాబు' పాలనపై దర్యాప్తు పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించి, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిని అరెస్టు చేసిన విధానం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పాత బస్టాండ్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి రామ మోహన్ అధ్యక్షత పెరిగిన విద్యుత్ ఛార్జీలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు అసలు కన్నా, కొసరు చాలా ఎక్కువగా ఉంటున్నారు. ఫిక్స్డ్, సర్వీస్, కస్టర్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు, నిర్వహణ ఖర్చు, నష్టాల భారం, భవిష్యత్తు అవసరాల ఖర్చు, డొమెస్టిక్ బిల్లులో కనపడని వసూలు చేస్తున్నారన్నారు. 2021లోనే రూ.369 వేల కోట్లు వసూలు చేశారని పేర్కొన్నారు. ఈ వసూళ్ల చట్టం విరుద్ధమన్నారు. భవిష్యత్తులో విద్యుత్ బిల్లులు సెల్‌ఫోన్‌లో మనం ఎలా రీఛార్జ్ చేసుకుంటున్నామో అలాంటి పరిస్థితి వస్తుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్ రవాణా, విద్యుత్ వినియోగం, విద్యుత్తు బిల్లులు, 2022 విద్యుత్ సంస్కరణ బిల్లు పేరిట కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్, ప్రయివేటీకరణ చేయబోతుందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ ఫెడరల్ విధానానికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, కడప జిల్లాలో ఇప్పటికే రైతులు ఖరీఫ్ పంట నష్టపోయారని తెలిపారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

రబీ పంట కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఆర్‌బికెల్లో ఇవ్వాల్సిన ఎరువులను ప్రయివేట్ దుకాణాల డీలర్లకు గుండు గుత్తగా అమ్ముతున్నారని తెలిపారు. దీన్ని అధికారులు, పాలకులు అడ్డుకోవడం లేదన్నారు. కౌలు రైతులను జగన్ సర్కారు పట్టించుకోవడం లేదని, రైతులకు ఇచ్చే పథకాలు అన్ని కౌలు రైతులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, వి.అన్వేష్, బి.దస్తగిరిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ రాము, సిపిఐ. (ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రమణ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు కృష్ణ, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వరు మల్లికార్జున, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, సిపిఎం నగర కమిటీ సభ్యులు ఓబులేసు, చంద్రారెడ్డి, జనసేన నాయకులు మాలె శివ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య

రోధిస్తున్న మృతుడి తల్లిదండ్రులు

మృతి చెందిన విద్యార్థి గంగారామ్

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో మంగళవారం కడప జిల్లా లింగాల మండలానికి చెందిన గంగారామ్(20)అనే విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. లింగాల మండలంలోని తేర్నంపల్లెకు చెందిన గంగాధర్, నారాయణమ్మ కుమారుడు గంగరామ్, గౌరి శంకర్ అనే ఇరువురు కుమారులు ఉన్నారు. గంగాధర్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ ఇద్దరూ పిల్లలను చదివించుకొంటున్నాడు. పదవ తరగతిలో మంచి మార్కులను గంగారామ్ సాధించడంతో ట్రిపుల్‌ఐటిలో 2019-20 విద్యా సంవత్సరంలో సీటు వచ్చింది. ప్రస్తుతం సివిల్ విభాగంలో (ఇ-3) మూడవ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్న గంగారామ్‌కు గ్రౌండ్ ఫ్లోర్ 101 గదిని కేటాయించారు. చదువులో చురుకుగా ఉన్న విద్యార్థి ఎవరూ లేని సమయంలో గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గదికి తలుపులు వేసి ఉండడంతో తోటి విద్యార్థులు తలుపులు కొట్టినా, పిలిచినా అతడి నుండి స్పందన రాకపోవడంతో తోటి విద్యార్థులు ట్రిపుల్‌ఐటి అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటినాఅధికారులు, సిబ్బంది విద్యార్థి గది వద్దకు వెళ్లి తలుపులను పగుల కొట్టి లోపలికి వెళ్లగా ఫ్యాన్‌కు గంగారామ్ ఉరి వేసుకొని ఉన్న విషయం బయట పడింది. విద్యార్థి తల్లిదండ్రులైన గంగాధర్, నారాయణమ్మలకు సమాచారం ఇచ్చారు. రోజూ ఇంటికి ఫోన్ చేసి మాట్లాడేవాడని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని ట్రిపుల్‌ఐటి క్యాంపస్ నుండి వేంపల్లె ఆసుపత్రికి ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి, ఒఎస్‌డి గంగిరెడ్డి, సిబ్బంది తరలించారు. సిఐ గోవింద్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని గంగారామ్ ఆత్మహత్యపై విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

తలపడుతున్న విశాఖ, రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్లు

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్- 19 ఇంటర్ జోనల్ వన్డే క్రికెట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. మంగళవారం వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టుపై 9 పరుగుల తేడాతో విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన విశాఖపట్నం జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. ఆ చెట్టులోని ఈశ్వర్ రిత్విక్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. అద్భుతంగా రానించాడు. 147 బంతులను ఎదుర్కొని 13 పౌండరీలు 3 సిక్సర్ల సహాయంతో 134 పరుగులు చేశాడు. అనంతరం 251 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 49.2 ఓవర్లలో 241 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది.

ఆరు వికెట్ల తేడాతో గుంటూరు జట్టు విజయం

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో ఆరు వికెట్ల తేడాతో గుంటూరు జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ గట్టుపై ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 45.2 ఓవర్లలో 182 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని రెడ్డి రుషిల్ 70, మనోజ్ రాజు 53 పరుగులు చేశారు. అనంతరం 183 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన గుంటూరు జట్టు 41.1 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని ఎస్. కే. యం. డి. తౌఫిక్ 59 పరుగులు చేశాడు.

45 పరుగుల తేడాతో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు విజయం

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో కడప జట్టుపై 45 పరుగుల తేడాతో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఆ జట్టులోని సుజ్వాన్ 70 పరుగులు చేశాడు. కడప జట్టుకు చెందిన ప్రణవ్ రెడ్డి 2, ఎస్ఎండి ఆయుబ్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 204 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన కడప జట్టు 39.4 ఓవర్లలో 158 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది. ఆ చెట్టులోని రోహిత్ వర్మ 48 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టులోని ఏ. ఎన్. వి. లోహిత్ 3, ఎం. కార్తికేయ 3 వికెట్లు తీసుకున్నారు.

భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న చెప్పలి పుల్లయ్య

భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక పట్ల కొత్త పాలసీ వల్ల భవనాలు నిర్మాణానికి ఇసుక అందుబాటులో లేకుండా చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 17 తీసుకొనివచ్చి వందల కోట్ల రూపాయలు రాత్రికి రాత్రే జగన్ ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో డబ్బును తిరిగి జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కార్మిక సంఘం నగర అధ్యక్షులు ఉదయ్, మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వల్లూరు

మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వల్లూరు మండల పరిధిలోని తపెట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి. ఎమ్మెల్యే పి .రవీంద్రనాథ్ రెడ్డి. యువనేత నరేన్ రామాంజులరెడ్డి. కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్ లేట్ అందించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ జడ్‌పిటిసి అబ్బిరెడ్డి వీరారెడ్డి, రఘునాథ రెడ్డి , కె. బాల మైసురారెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపిడిఒ జుబేదా, ఎంఇఒ లిల్లెమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

కడప అర్బన్ : నిరాశ్రయులకు, ఆకలిగా ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో గొప్ప అవకాశమని విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు లయన్ కల్లూరు బాల ఎల్లారెడ్డి తెలిపారు. నగరంలోని జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, తన తండ్రి చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆశ్రమం నిర్వాహకులు ఉండేల శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఎంతో గొప్ప హృదయంతో నిరాశ్రయులకు అన్నదానానికి ముందుకు వచ్చిన బాల ఎల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారి నాగమణి రెడ్డి, సొంటము ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కడపలో అత్యధిక వర్షపాతం నమోదు

కడప : కడపలో అత్యధికంగా 22.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా వ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వర్ష పాతం వివరాలు..వల్లూరులో 3.2, చింతకొమ్మదిన్నె మండలంలో 5.2, సిద్ధవటంలో 5.2, అట్లూరులో 10.0, ఎస్ మైదుకూరులో 5.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లావ్యాప్తంగా సంఘటన 1.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

రౌడీ షీటర్ కేసును ఎత్తివేయాలి : వ్య.కా.స

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యంబడి పోలయ్యపైన అక్రమంగా, అన్యాయంగా నమోదు చేసిన రౌడీషీటర్ కేసును ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వ్య.కా.స జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశినాయన మండలం సావిసెట్టిపల్లె గ్రామానికి చెందిన ఎంబడి పోలయ్య దళిత యువకుడు ఏడేళ్ల నుంచి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. కాశినాయన మండలం అక్కెంగుండ్ల రెవెన్యూ పొలంలో స్థానికులకు ఎకరం భూమి ఇవ్వకుండా హైదరాబాద్, బెంగుళూరు ఇతర ప్రాంతాలకు చెందిన స్థానికేతరులకు ప్రభుత్వ భూములను వందల ఎకరాలు రెవెన్యూ యంత్రాంగం అప్పజెప్పిందని చెప్పారు. ఆ భూములన్నీ స్థానిక పేదలకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2016 నుంచి పేదలను చైతన్యపరచి భూపోరాటం చేపట్టి పేదలకు ప్రభుత్వ భూములను పంచడం లో పోలయ్య చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. బసన్నపల్లి గ్రామానికి చెందిన భూ కబ్జా దారుడైన శ్రీనివాసులు అక్కింగుండ్ల, సావిశెట్టిపల్లె, కత్తెర గండ్ల, ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో దాదాపు 300 ఎకరాలు పైగా ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో పొందారని తెలిపారు. ఆ భూములను పేదలకు ఇవ్వాలని భూపోరాటం చేపట్టిన సందర్భంలో శ్రీనివాసులు పోలయ్య తలపై గడ్డపార దాడి చేశారని పేర్కొన్నారు. తిరిగి బాధితుడిపైనే తప్పుడు కేసులు నమోదు చేయించాడని తెలిపారు. అక్కెంగుండ్ల రెవెన్యూ పొలంలో భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను దున్నకుండా ట్రాక్టర్లను జెసిబి యంత్రాలను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పితే భూకబ్జా దారులు రాజకీయ,ఆర్థిక అండదండలతో పోలీసుల ద్వారా పోలయ్య పైనే తప్పుడు కేసులు పెట్టినారని పేర్కొన్నారు. ప్రజాసంఘాలలో ప్రజా సమస్యల పైన పోరాడే నాయకుల పైన మూడు, నాలుగు కేసులు ఉన్నాయని, పోలయ్య పైన రౌడీషీటర్ నమోదు చేయడం అన్యాయమన్నారు. కేసును వెంటనే ఎత్తివేయాలని లేకపోతే ప్రజల్లో ప్రభుత్వాన్ని, పోలీసుల చర్యను ఎండగడతామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

సాహితీవేత్త 'తాపీ ధర్మారావు'కు ఘననివాళి

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ప్రసిద్ధ అభ్యుదయ సాహితీవేత్త, పాత్రికేయులు, హేతువాది తాపీ ధర్మారావు 137వ జయంతిని నిర్వహించారు. ముందుగా తాపీ ధర్మారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథపాలకులు జి.హరిభూషణరావు, పాఠకులు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

కడప అర్బన్ : కలెక్టరేట్‌లో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 21న ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

సింహాద్రిపురం : మండలంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం వినాయక మండపాల వద్ద వినాయక ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్ర హానికి భక్తులు పూజల నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. మంగళవారం వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను, కోలాట భజనలు నిర్వహించారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ ఐదు నుంచి పది విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు **ముద్దనూరు :** వినాయక చవితి పర్వదినం సంధర్బంగా మండలంలోని వాడ వాడలా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సాయినగర్‌లో ఎస్ విఆర్ యూత్, కొత్తకొట్టాల వీధిలో శ్రీ గురు యువసేన, యాదవ కాలనీలో సుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో విగ్రహాలు ప్రతిష్ఠించారు. మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప,ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు చైర్ పర్సన్ ఉమాదేవి, ముద్దనూరు ఉప సర్పంచ్ వీరాంజనేయ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుమంత్ యాదవ్ వేడుకల్లో పాల్గొని విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబులేసు యాదవ్, షరీఫ్, నాగేంద్ర, బాబు, దస్తగిరి, రంగనాయకులు, గురుతేజ, ప్రదీప్, ప్రజలు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పట్టణంలోని 25వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ కుని ఉత్సవాలకు సోమవారం ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ , కోళ్ల భాస్కర్, రసూల్ దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు. **బలిజ సంఘం ఆధ్వర్యంలో..** పట్టణంలోని బలిజ సంఘ ఉత్సవ కమిటీ సుధాకర్ ఆధ్వర్యంలో వినాయకుని చవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బలిసి సంఘ అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ , రంగనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, శివ, శివయ్య, జయ, కౌన్సిలర్ కొంగనపల్లె కొండలరావు, కొంగనపల్లె మురళి, దాసరి కార్తీక్, ఆలూరు జగదీష్ పాల్గొన్నారు. **చాపాడు :** మండల పరిధిలోని వివిధ గ్రామాలతోపాటు మైదుకూరులో మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రజలు గణనాధునికి నిమజ్జనం నిర్వహించారు. స్వామి వారిని ఊరేగించిసీతా రాంపురం వద్ద గల కుందూ నదిలో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చాపాడు ఎస్ఐ మైనుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేశారు.

మీ సేవలు స్ఫూర్తిదాయకం : ఎస్‌పి

కడప అర్బన్ : ఇటీవలి కాలంలో జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరచిన పోలీసు సిబ్బందిని ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందించి పోలీసు శాఖ కీర్తి ప్రతిష్టలు పెంపొందించారన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. అత్యుత్తమ పనితీరు కనబరచిన ప్రొద్దుటూరు టూ టౌన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం.చంద్రా నాయక్, తాళ్ల ప్రొద్దుటూరు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఎన్.వెంకట శివను ఎస్‌పి అభినందించారు. ఈ నెల 16న రాత్రి హై వే పై జరిగిన రోడ్డు ప్రమాదంపై తక్షణం స్పందించి బాధితులకు సకాలంలో వైద్యం అందించిన ఖాజీపేట నైట్ పెట్రోలింగ్ బీట్ సిబ్బంది కానిస్టేబుల్ సి.గురువయ్యను, హోమ్‌గార్డు జి. చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఆఫీసు వెలుపల దీక్ష చేపట్టరు. మంగళవారానికి 8వ రోజుకు చేరుకుంది. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వై.ఎస్. జబి వుల్లా, మున్సిపల్ 22 వార్డ్ కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్ గౌస్, ఆధ్వర్యంలో పలువురు దీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాత బస్టాండ్‌లో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. క్రిస్టియన్ సెల్ నాయకులు దీక్షలు చేపట్టారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణ రెడ్డి, శివనాథ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, క్రిస్టియన్ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వరి ధాన్యం వేలంపాట

చాపాడు : గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఎన్‌డిఎల్ఆర్7 రకం వరి ధాన్యాన్ని బుధవారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మ్యాగీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారులు, రైతులు చాపాడు రైతు భరోసా కేంద్రంలో బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. 83 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

మండల స్థాయిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో స్వామి వివేకానంద పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి అన్నారు. మంగళవారం క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి జోనల్ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. యోగ జూనియర్ విభాగంలో సుమాంజలి, హర్షిత, సీనియర్ విభాగంలో మణికంఠారెడ్డి, ఎంపికైనట్లు చెప్పారు. త్రోబాల్ సీనియర్స్‌లో విష్ణువర్ధన్ రెడ్డి, పవన కుమార్, జూనియర్స్‌లో అంజన్‌కుమార్‌రెడ్డి, సోహెల్, డిస్క్ త్రో లోహిత, గణేష్, గంగాధర్ రాణించారని తెలిపారు. జావెలిన్ త్రోలో నరసింహారెడ్డి, మహిత, సాహిత్య, గంగా యామిని, అంజన్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారని చెప్పారు. కబడ్డీ సీనియర్స్‌లో విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ కుమార్, గణేష్, జూనియర్స్‌లో గంగాధర్, అంజన్ కుమార్ రెడ్డి, జగదీష్‌రెడ్డి తమ ప్రతిభను చాటారని తెలిపారు. బాలికల విభాగంలో సీనియర్స్‌లో మహిత, గంగాభవాని, జ్వాలిత, ఖోఖో సీనియర్స్ విభాగంలో మహేశ్వర, నందీశ్వర్, నరసింహరెడ్డి, సురేంద్రరెడ్డి, బాబురెడ్డి, జూనియర్ ఖోఖో, అంజన్ కుమార్ రెడ్డి, జ్ఞానశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి అనే విద్యార్థులు రాణించినట్లు చెప్పారు. బాలికల ఖోఖో సీనియర్స్‌లో మహిత, పుష్ప, జ్వాలిత, రోహిణి, జూనియర్స్ లో సాహిత్య, కావ్యశ్రీ, సుమాంజలి ఎంపికయ్యారని తెలిపారు. వాలీబాల్‌లో పవన్ కుమార్, మంజునాథరెడ్డి, లోకేష్, వెంకటరెడ్డి, జూనియర్ హేమంత్ నాయక్, విజయ్ నాయక్, తరుణ్ కుమార్ రెడ్డి షాట్ పుట్ విభాగంలో లలిత, ఓంకార్ ఎంపికయ్యారన్నారు. అథ్లెటిక్ విభాగంలో 100 మీటర్ల రన్నింగ్ లో గంగాధర్, ప్రణీత, 200 మీటర్లలో సాహిత్య, ఓంకార్, మదన్ మోహన్ రెడ్డి, 400 మీటర్లులో . బాబురెడ్డి, 600 మీ. సాహిత్య, అంజన్ కుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, 800 మీటర్లలో గంగాధర్, 3000 మీటర్లలో మహేష్ ప్రతిభచాటారన్నారు. లాంగ్‌జంప్‌లో సాహిత్య, మధుసూదన్‌రెడ్డి, హై జంప్‌లో నరసింహరెడ్డి ఎంపికయ్యారని తెలి పారు. ప్రతి విభాగంలోనూ విద్యార్థులు ఓ స్థానాన్ని సంపాదించడం పట్ల పిఇటి పద్మజ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ముత్తుకూరు సర్పంచ్‌గా గంగాదేవి

వేంపల్లె : మండలంలోని ముత్తుకూరు సర్పంచ్‌గా గంగాదేవిని నియమిస్తూ ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి నియమాక పత్రాన్ని అందజేశారు. గతంలో ముత్తుకూరు సర్పంచ్‌గా ఉన్న కుమారి ఇటివల అనారోగ్య కారణాల వల్ల సెలవుపై వెళ్లారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ విజయరామరాజు ఆదేశాలు మేరకు ఉప సర్పంచ్‌గా ఉన్న ఇందుకూరు గంగాదేవిని సర్పంచ్‌గా నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆమెకు ఎంపిడిఒ నియమాక పత్రాన్ని అందజేశారు. ఇక నుండి సర్పంచ్ హోదాలో గంగాదేవి కొనసాగుతారని తెలిపారు. ఆమె నియామకం పట్ల ముత్తుకూరు గ్రామస్తులు, వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు : యువకుడి మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక స్టేట్ బ్యాంకు సమీపం వద్ద ఆదివారం రాత్రి ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ప్రమాద ఘటనలో యువకుడు మృతిచెందాడు. ఎస్ఐ వివరాల మేరకు.. ఎర్రగుంట్ల మండలం వేంపల్లె రహదారిలోని ఆశ్రమం వీధికి చెందిన బొందలకుంట శరత్ సాయి (23), శశికాంత్ అన్నదమ్ములు. ప్రొద్దుటూరు టౌన్ శ్రీరాములపేటకు చెందిన షేక్ బాబ్జి వారికి స్నేహితుడు. బాబ్జి కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కారు బాడుగకు మాట్లాడుకున్న ఓ వ్యక్తిని ముద్దనూరులో దింపేందుకు తన స్నేహితులతో కలిసి డ్రైవర్ ముద్దనూరుకు వచ్చాడు. తిరిగి ఎర్రగుంట్లకు వెళ్తుండగా స్టేట్ బ్యాంకు సమీపం వద్ద కారు అదుపుతప్పి ఆగి ఉన్న లారీని, విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ప్రమాదంలో శరత్ సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్‌కు చెయ్యి విరిగింది. మృతుడు బిటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

ఆటోను ఢీకొన్న ద్విచక్ర వాహనం

ప్రజాశక్తి -ఖాజీపేట

మండల పరిధిలోని సి.కొత్తపల్లి సమీపంలో కడప – కర్నూలు జాతీయ రహదారిపై ఆటోను ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో అక్బర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని స్థానిక ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాలు మేరకు.. ఖాజీపేట వైపు వెళ్తున్న ఆటోను అక్బర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంలో వేగంగా వెనుకవైపు నుంచి ఢీకొట్టాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను కడప రిమ్స్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కుందూ నదిలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- చాపాడు

మండల పరిధిలోని కుందూ నదిలో సోమవారం సాయంత్రం పోలీసులు కుళ్లిన మృతదేహాన్ని గుర్తించారు. కుందూనదిలో శ్రీరాముల పేట సమీపంలో నీటిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డుకు చెందిన బుచ్చిరెడ్డి గారి పెద్దవీరారెడ్డి (70) గా గుర్తించారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన మనస్పర్ధలతో ఈనెల 16న ఇంటి నుంచి వచ్చి ఆత్మహత్యకు పాల్పడినట్లు అంచనాకు వచ్చారు. మృ తుడిది మండల పరిధిలోని సిద్దారెడ్డిపల్లె కాగా కొనేళ్లుగా మైదుకూరులో నివాసం ఉంటున్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా అందరికి వివాహం అయినది. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారు.

తెలుగుగంగ ఎడమ కాలువలో మరొకటి..

కాశినాయన : మండల పరిధిలోని గంగనపల్లి సమీపంలో తెలుగు గంగ ఎడమ కాలువలో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయిందివిషయం తెలుసుకున్న కాశినాయన సబ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటికి తీయించి పరిశీలించగా ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎవరు అనేది ఇంతవరకు తెలియ రాలేదని ఎస్ఐ ప్రసాద్ తెలియజేశారు.

వివాహిత ఆత్మహత్య

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని జంగురు గ్రామానికి చెందిన అన్నారెడ్డి లక్ష్మి గంగాభవాని(33) కడుపు నొప్పి తాళలేక వాస్మాయిల్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కొన ఊపిరితో ఉన్న ఆమెను కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. లక్ష్మీ భవానికి భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతురాలి తల్లి పెద్దయ్య గారి పద్మావతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

In the court of the IV Addl. District Judge, Ananthapuramu
I.A.No:153/2021 in O.S.No: 39/2021
Between:
D.Venkata Naidu ...plaintiff
V/S
G.Yoganandha Reddy & 11 Others ...Defendant
Notice to Defendant No:9
To
D.Babu Reddy S/o D.Pulla Reddy, Eguvapalli, Lingala mandal, Y.S.R.District.
పై దావా O.S.No:39/2021 మరియు I.A.No:153/2021 లో 9వ ప్రతివాది హాజరు నిమిత్త పై కోర్టు వారు 09-10-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నది. కావున ఆ రోజు ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గానీ, లేక వకీలు ద్వారా హాజరై ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా:09/10/2023
అల్లు.నారాయణప్ప,
అడ్వకేట్, అనంతపురం సెల్:9908616177

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA.
O.S.No. 62 /2023
1) Bommepalli Reddanna.
2) Vardhiedy Chinna Varada Reddy ...Plaintiffs
Vs
S.P.Dada Peer, S/o. S.P. Khan Sha Valli, Aged about 68 years, Muslim, R/at.14/550, Nakash Street, Kadapa City & District. ...Defendant
SUMMONS TO THE DEFENDANT
Whereas the plaintiffs filed the above suit against you for Specific Performance relating to the land an extent of AC.0.22 cents in plot number 7, 8, 9, 10 11, 12, 13, 15 out of an extent of Ac.2.00 cents out of Ac.4.00 cents out of Ac.14.33 cents in Sy.No.226 situate in Tadigotla Village fields and Panchayath, C.K.Dinne Mandal, Kadapa Rural, Sub-District and Kadapa District and above suit is posted on 06/10/2023 for your appearance before the Principal Junior Civil Judge, Kadapa at 10:30 AM failing which the matter will be disposed of exparte.
//By Order of the Court//
L. RAMA SANJEEVA REDDY
Advocate for plaintiff
Kadapa City.

జమ్మలమడుగు ప్రధాన రోడ్డుపై పట్టపగలే ట్రాక్టర్‌తో తరలిస్తున్న ఇసుక

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

సామాన్యులకు అందని వైనం

పట్టపగలే తరలింపు | **అడుగంటుతున్న భూగర్భజలాలు** | **పట్టని అధికారులు**

అనుమతుల్లేకుండా కొందరు.. అనుమతులున్నాయన్న పేరుతో మరికొందరు పట్టపగలే పెన్నాలో ఇసుకను యథేచ్ఛగా తోడేసుకుంటున్నారు. రాత్రివేళల్లో దొంగతనంగా దోచుకెళ్లేవారు ఇంకొందరు... మార్గాలు ఏవైనా జమ్మలమడుగులో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుక కనిపిస్తే చాలు జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది..

అక్రమ తవ్వకాల వల్ల పెన్నానదిలో ఏర్పడ్డ పెద్దపెద్ద గుంతలు

ప్రజాశక్తి- జమ్మలమడుగు

జమ్మలమడుగు పెన్నా నదిలో అనుమతులున్నాయన్న సాకుతో కొందరు, ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంకొందరు.. మార్గాలేవైనా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. టిప్పర్లు, ట్రాక్టర్లతో పెన్నా నదిలో ఇసుకను తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వాదాయానికి భారీగా గండి పడుతోంది. మరోవైపు ఇసుక అందుబాటులో ఉన్నా సహేతుక ధరల్లో ప్రభుత్వం నుంచి సమాన్యులకు సరఫరా కావడం లేదు. ఇసుక కావాలంటే దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులు, అధికారులే చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఇసుకదందా జోరుగా సాగుతోంది. టాస్క్ ఫోర్స్ బృందాలతో చర్యలు తీసుకుంటున్నామని అటు పోలీసులు, ఇటు రెవెన్యూ అధికారులు చెబుతున్నా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. పెన్నానదిలో నీరు అడుగంటిపోయి ఇసుక పైకి తేలిందంటే చాలు, నిలువునా దోచుకుని సొమ్ముచేసుకునేందుకు అక్రమార్కులు సిద్ధమై పోతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు, పోలీసులు అండదండలు ఉండటంతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా జమ్మలమడుగు పెన్నానది హై లెవెల్ బ్రిడ్జి సమీపాన ఇసుక దోపిడీకి అడ్డాగా మారింది. జమ్మలమడుగు ప్రాంతంలో ఎక్కడా ఇసుక రీచ్‌కు అనుమతులు లేకపోవడంతో యథేచ్ఛగా ఇసుక అక్రమ దందా కొనసాగుతుంది. ఇటీవలే జమ్మలమడుగులోని కన్నెల్లూరు ఇసుక రీచ్‌లో ఇసుకను అక్రమంగా అధికార పార్టీ నాయకులు తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపించారు. రోజుకు పదుల ట్రిప్పులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఒక్కో టిప్పరు ధర పట్టణంలో అమ్మకానికైతే రూ.25వేలు పలుకుతోంది. పల్లెలు, ఇతర పట్టణాలకైతే దూరాన్ని బట్టి టిప్పరుకు రూ.30వేల నుంచి రూ.35వేల వరకూ వసూలు చేస్తున్నారు. పోలీసులు, అధికారులెవరైనా అడిగితే ఎక్కడో తెచ్చుకున్న అనుమతులు పత్రాలను చూపిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండానే పెన్నా నదిలో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. జమ్మలమడుగు పెన్నా పరిసర ప్రాంతాలలో రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేసి తెల్లారేసరికి ఏమి జరగనట్లే ఉండటం ఈ దందాలో నయా పంథా. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసినా అధికారులు, పోలీసులు చూసిచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పట్టపగలే ఇసుక అక్రమ రవాణా..

పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పగటి వేళల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది. పట్టణంలోని పెన్నా ప్రవాహక ప్రాంతాలైన కన్నెల్లూరు, దిగువపట్నం కాలనీ తదితర ప్రాంతాల నుంచి అక్రమార్కులు ట్రాక్టర్లతో ఇసుకను రవాణా చేస్తున్నారు. అలాగే గుడం చెరువు, గొనిగనూరు ప్రాంతాలలో అధికార పార్టీ నాయకులు పగలు రాత్రులు అనే తేడాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. పోలీస్, రెవెన్యూ అధికారుల కళ్ళముందే ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు వెళ్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఇసుకను దోచేందుకు అక్రమార్కులు వ్యూహాత్మకంగా రవాణాకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్,రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి పెన్నా నది పరిసర ప్రాంతాల పైనా నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

'మురుకూటి'కి జాతీయ అవార్డు

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

తాను చేస్తున్న సామాజికసేవా కార్యక్రమాలకుగాను జాతీయ బంగారు నంది అవార్డు దక్కిందని మురుకూటి సూర్యనారాయణరెడ్డి సేవాట్రస్టు ఛైర్మెన్ మూరుకూటి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2023వ సంవత్సరానికి గాను వల్లూరి ఫౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్రబారతిలో అవార్డు అందజేసి సత్కరించారన్నారు. శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వరస్వామి చేతుల మీదుగా ఆదివారం అవార్డు అందుకున్నానని చెప్పారు. తాను 40 ఏళ్లుగా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి విద్యను అందించడంతో సహాయపడుతూ అనేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకు ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. తనకు చదువు పెద్దగా లేకపోయిన సేవాసంస్థలలో పాల్గొంటూ ప్రజలకు సేవచేసే అవకాశం రావడం సంతోషకరమన్నారు. కుటుంబ సభ్యులు ,మిత్రలు సంతోషం వ్యక్తం చేశారు.

నారా లోకేష్‌ను జైలుకు పంపేందుకు కుట్ర

ఖాజీపేట : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను కూడా జైలు పంపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుట్రపన్నారని టిడిపి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, టిడిపి సీనియన్ నాయకులు రెడ్యం చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి చోటు చేసుకోకున్నా మాజీ ముఖ్యమంత్రిని అన్యాయంగా అరెస్టు చేసి రిమాండ్ పంపారని వాపోయారు. చంద్రబాబుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

స్థానిక డిపో గ్యారేజీలో పనిచేస్తున్న ఆదర్శ ఉద్యోగులకు మంగళవారం డిపో మేనేజర్ పి.వి. ప్రవీణ్ ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి డిపో అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్గో సేవలను విస్తరింప చేయాలని తెలిపారు. తాడిపత్రి తిరిగే బస్సులో ప్రయాణించి గిఫ్ట్ పట్టు అనేది ప్రతి ఒక్క ప్రయాణికునికి వివరించాలన్నారు. డిపో అభివృద్ధికి తగిన సూచనలు ఇస్తే తమ పై అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు. కార్యక్రమానికి అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు, గ్యారేజీ ఇన్‌ఛార్జి కంబగిరి స్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.3.25 లక్షలు పలికిన గణేష్ లడ్డూ

చాపాడు : మైదుకూరు పట్టణంలోని పెద్దమ్మతల్లి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడు సన్నిధిలో సోమవారం రాత్రి లడ్డు వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో లడ్డును రూ. 3.25 లక్షలకు జంగంపల్లికి చెందిన మాచనూరు సునీల్ కొమ్మూరి అజయ్ దక్కించుకున్నారు. సిద్దారెడ్డిపల్లెలో వనిపెంట వెంకట రామిరెడ్డి రూ. 13 వేలకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. సిద్దారెడ్డిపల్లె గ్రామంలో ఊరేగింపు కార్యక్ర మాన్ని ఘణంగా నిర్వహించారు. స్వామివారి నిమజ్జనాన్ని బుధవారం నిర్వహిస్తున్నారు.

గండి హుండీ ఆదాయం రూ.34 లక్షలు

చక్రాయపేట : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు వేసిన హుండీల ద్వారా రూ.34, 24, 967 నగదు, 300 మిల్లీగ్రాములు బంగారం, 643 గ్రాములు వెండి, వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందా రెడ్డి తెలిపారు. మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆదాయం 33 రోజులుగా వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, ఎపిజిబి మేనేజర్ అశోక్ కుమార్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి , రాజా స్వామి, కార్యాలయ సిబ్బంది ట్రిపుల్ ఐటి విద్యార్థులు లెక్కింపులో పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION KADAPA
"ap 'e' procurement Short Tender Notice. "ap'e-procurement Tender Notice. /GGMP/15THFCG/GF/ATO/MCK dt: 19.09.2023

S.No.	Name of the Work	No. of Works	Ecv.Rs. in Lakhs
01	General Fund	31	220.30
02	GGMP	02	16.35
03	MPLADS	01	24.59
	TOTAL:-	**34**	**261.25**

No.	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
25	19.09.2023@ 03.00 PM	19.09.2023@03.00 PM	22.09.2023@03.15 P.M
08	19.09.2023@ 03.15 PM	19.09.2023@03.15 P.M	22.09.2023@03.30 P.M
01	19.09.2023@ 03.00 PM	25.09.2023@03.00 P.M	25.09.2023@03.30 P.M

Further details can be seen at 'e'Procurement market place in **www.apeprocurement.gov.in** officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P.

Commissioner
Kadapa Municipal Corporation, YSR District

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కడప
I.A.No.451/2022 IN O.S.No.859/2019
యం.చంద్రశేఖర్‌రెడ్డి, తండ్రి యం.చిన్న ఓబుల్‌రెడ్డి, వయస్సు 55 సంవత్సరములు, హిందూ, వ్యాపారం, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.1/2713, ఏపిహెచ్‌బి కాలనీ, కడప టౌన్, కడప జిల్లా. ...పిటీషనర్
Vs
1. వల్లెం మహేశ్వర్ రెడ్డి, తండ్రి వి.సి.వీరారెడ్డి, వయస్సు 59 సంవత్సరములు, హిందూ, ఉపాధ్యాయుడు, జడ్పీ హైస్కూల్, పెద్దపుత్త గ్రామం, వల్లూరు మండలం, కడపజిల్లా, హావింగ్ డైడ్ రెప్రజెంటెడ్ బై లీగల్ హెర్స్.
2. వల్లెం ఈశ్వరమ్మ, భర్త లేట్ వల్లెం మహేశ్వర్‌రెడ్డి, వయస్సు 58 సంవత్సరములు, హిందూ, గృహిణి.
3. వల్లెం రవీంద్రరెడ్డి, తండ్రి లేట్ వల్లెం మహేశ్వర్‌రెడ్డి, వయస్సు 39 సంవత్సరములు, హిందూ, మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కడప టౌన్.
4. వి.వి.కల్పన, తండ్రి లేట్ వల్లెం మహేశ్వర్‌రెడ్డి, వయస్సు 40 సంవత్సరములు, హిందూ,
రెస్పాండెంట్స్ నెం.2 నుండి 4 రిసైడింగ్ అట్ డోర్ నెం.278/100, రామరాజుపల్లె, యోగివేమన కాలనీ, కడప టౌన్, కడప జిల్లా. ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
రెస్పాండెంట్ నెం.4 అయిన శ్రీమతి వి.వి.కల్పన గారికి నోటీసు
పిటీషనర్ అయిన యం. చంద్రశేఖర్‌రెడ్డి గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీరు ప్రతివాదులుగా లోన్ బాకీ వసూలు నిమిత్తమై దాఖలు చేసిన దావాలో I.A.No.451/2022 IN O.S.No.859/2019 నందు మీ హాజరు నిమిత్తమై 11.10.2023 వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 11.10.2023వ తేదీన ఉదయం గం॥10.30 ని॥లకు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.
//కోర్టు వారి ఉత్తర్వులల మేరకు//
టి.వి.యస్.యస్. మూర్తి,
అడ్వకేట్ మరియు నోటరి, కడప-3.

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P.No. 16 / 2018
Murukuti Sreenivasulu Reddy,S/o Pakkira Reddy, aged about 41 years, Hindu, Cultivation, Residing of Vempalle Village and Mandal, Kadapa District, Presently working at Hyderabad. ...Petitioner
Vs
19. Ramireddy Chandra Obul Reddy, S/o R.Pulla Reddy, aged 48years, Cultivation, Resident of D.No. 20/196, Nabikota, Kadapa city, Kadapa District.
39. Kutagula Sivakrishna Reddy, S/o K.Samba siva Reddy, aged 38 years, Cultivation, Resident of D.No.42/ 347/ 10/ 312, Bhagyanagar Colony, Kadapa city, Kadapa District.
40. T.Srinatha Reddy, S/o T.Chandrasekhar Reddy, aged 42 years, Business, Resident of D. No.32/165-A, Maruthi Nagar, near Anjaneya swamy Temple, Kadapa city, Kadapa District.
51. S.Sadhakoon, W/o S.Mohammed Ghouse, aged 54 years, Housewife, Resident of D.No.9/ 73, Garugu Street, Vempalli Village and Mandal, Kadapa District.
...Respondents No. 19, 39, 40, 51
NOTICE TO RESPODNENT No. 19,39,40,51
పై దావాలోని పిటీషనర్ తనను Insolventగా తీర్మానించమని కోరుచూ పై I.P. దాఖలు చేసి ఉన్నాడు. సదరు I.P.లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 29.09.2023న ఉన్నది. కావున మీరు ఆ దినము అనగా 29.09.2023న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
//By Order of Court//
U.OBAIAH
Advocate For Petitioner

సేవలు ప్రారంభిస్తున్న ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి

కేంద్ర సహకార బ్యాంక్‌లో ఇ-స్టాంపింగ్ సేవలు

- ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక వైఎంఆర్ కాలనీలోని కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో ప్రొద్దుటూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇ-స్టాంపింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని డిసిసి బ్యాంకులో ఇ-స్టాంపింగ్ సేవలు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన అన్ని రకాల స్టాంపు పత్రాలు సాధారణ రుసుముకే ఎటువంటి అంతర్గత ఛార్జీలు లేకుండా అందుబాటులో ఉంచామని చెప్పారు. డిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులను, అధికారులను డిపాజిట్ల సేకరణకు కలవనున్నారని చెప్పారు. ప్రజా ప్రతినిధుల సహకారం బ్యాంకు, సొసైటీల మనుగడకు చాలా అవసరమని గుర్తించి ఈ రూపంలో వారి నుంచి డిపాజిట్లను సేకరించి తద్వారా ప్రజలకు మరిన్ని రుణాలను అందజస్తామని చెప్పారు. దీనివల్ల జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు బ్యాంకు మీద హక్కుతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయన్నారు. నేడు సొసైటీల కంప్యూటరీకరణ సంబంధించి చర్యలు తీసుకోవడం ప్రారంభమైందని తెలిపారు. దీనివల్ల త్వరలో గ్రామ గ్రామాన సొసైటీల ద్వారా అన్ని బ్యాంకింగ్ సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి తెస్తారని చెప్పారు. సొసైటీల ద్వారా ప్రజలకు, రైతులకు స్వయం సహాయక బృందాలకు, ఆర్‌బికెలకు అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపోపా మల్లెల రాజారాం రెడ్డి బ్యాంక్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దగా చేసిన మోడీ : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాల్సింది ఇవ్వకుండా, చేయాల్సింది చేయకుండా ప్రధాని నరేంద్రమోడీ దగా చేశారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సరిగా జరగలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని చెప్పారు. బిజెపి మద్దతుతోనే రాష్ట్ర విభజన జరిగిందని చెప్పారు. రాష్ట్ర విభజన సరిగ్గా జరగక పోతే బిజెపి అప్పుడే అడ్డుకోవాలని చెప్పారు. 9 సంవత్సరాలు పాటు బిజెపి పార్టీ అధికారంలో ఉందని రాష్ట్ర విభజనను ఎందుకు సరి చేయలేదని తులసిరెడ్డి ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత అయితే గోరంత మాత్రమే ఇచ్చిందని చెప్పారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాను ఇవ్వకుండా ముగిసిన అధ్యాయమని చెప్పింది అన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి మోడీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీకి సృష్టి పలికిందని చెప్పారు. దుగ్గరాజపట్నం ఓడరేవు ఊసే లేదన్నారు. పోలవరం ప్రశ్నార్థకం అయ్యిందని చెప్పారు. విశాఖ మెట్రో రైలు లేదన్నారు. కృష్ణా బోర్డు కార్యాలయం రాష్ట్రానికి రాలేదని చెప్పారు. ఇప్పటికైనా ఒట్టి మాటలు కట్టి పెట్టి రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై పోరాటం చేయాలని కోరారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P.No. 47/2023
Shek Hayath Basha, son of late Shek Hussain Pera, aged about 41 years, Muslim, foot wear business, residing at Door No.3-234-A, Islamapuram, Pulivendula town and Mandal, Y.S.R.Kadapa District. ...Petitioner/Debtor
Vs
1. S. Mahaboob Basha, son of S. Rickshaw Rasool, aged about 35 years, Muslim, residing at Door No.3/112 C, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
2. S. Shaik Sha Valli, son of S. Rickshaw Rasool , aged about 40 years, Muslim, residing at Door No.3/25420, slampur Street, Simhadripu ram Village and Mandal, YSR Kadapa District.
3. Kakarla Parameswar Reddy, son of K. Somi Reddy, aged about 45 years, Hindu, residing at Door No.1-15, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
4. Mukati Valli, son of Abdul Saheb, aged about 50 years, Muslim, residing at Door No.2/51, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
5. Pidibaku Narayana Swamy, son of Narayana Swamy, aged about 50 years, Hindu, residing at Door No.2/108, Ramalayam Street, Simhadripuram Village and Mandal, YS R Kadapa District.
6. Komma Shirisha, wife of Sainatha Reddy, aged about 40 years, Hindu, residing at Door No.3/234, Near Petrol Pump, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
7. Vennapusa Devi, Wife of Babu Reddy, aged about 35 years, Hindu, residing at Door No.2/128, opposite to Petrol Pump, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
8. H. Adina rayana Reddy, son of Chenna Reddy, aged about 45 years, Hindu, residing at Door No. 1- 112, Near Bus Stand, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
9. P.G.Veera Reddy, son of P.G.Veera Narayana Reddy, aged about 45 years, Hindu, residing at Door No.3-99E, Main Road, Simhadripuram V illage and Mandal, YSR Kadapa District.
10. S. A bdul Munnaf, son of Muskin Sab, aged about 50 years, muslim, residing at Door No.3/ 196-R, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
11. Annam Suresh, son of Annam Narayana Swamy , aged about 36 years, Hindu, residing at Door No.3/164-C, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
12. S. Mahaboob Basha, son of Badulla , aged about 45 years, muslim, residing at Door No.3/238, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
13. Vennapusa Patel Reddy, son of Muni Reddy, aged about 55 years, Hindu, residing at Door No.3/215-A, Main Road, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
14. M. Dada Valli, son of Jaffer Valli, aged about 40 years, muslim, residing at Door, No.3/16, Choudamma Street, Simhadripuram Village and Manda!, YSR Kadapa District.
15. Somula Narayana Reddy, son of Somula Siva Narayaria Reddy, aged about 70 years, Hindu, residing at Door No.6/46, near old Massed, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
16. Someshulu, son of Chinna Somanna, aged about 70 years, Retired Techer residing at Door No.4/74, Sivalayam Street, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
17. V. Chandra Sekhar Reddy, son of Sri Rami Reddy, aged about 50 years, Hindu, residing at Door No.6/54, opposite to Mana Gromore , Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
18. Vennapusapalli Mahaboob Basha, son of Tailor Babu, aged about .45 years, residing at Door No.3-122, Jhon Sir Street , Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
19. Chintha Subbi Reddy, son of Chintha Raghunatha Reddy , aged about 48 years, residing at Door No.1-62, Y.Kotha Palli Village, Simhadripuram Mandal, YSR Kadapa District, Cell No.6302430384.
20. Chintha Raja Narsimha Reddy, son of Narasimha Reddy, aged about 48 years, residing at Door No.1-139, Y.Kotha Palli Village, Simhadripuram Manda1, YSR Kadapa District.
21. K.Dada Valli, son of Jamal Valli, aged about 49 years, Muslim, Residing at Door No. 1-79, main road, Y.Kotha Palli Village, Simhadripuram Mandal, YSR Kadapa District, Cell No. 8919196313.
22. Chintha Narasimha Reddy, son of Raghunatha Reddy , aged about 50 years, residing at main road, Door No.1-62, Y.Kotha Palli Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
23. M. Lakshmi Setty, son of Venkata Swamy, aged about 50 years, Hindu, residing at Door No.12-22, Gurijala Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
24. Murali, son of Narayana , aged about 45 years, Hindu, residing at Door No.144-2, Gurijala Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
25. M. Baadh peera, son of Lakshumaiah, aged about 45 years, Muslim, residing at Door No.11-2, Gurijala Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
26. Kasanuru Samba Siva Reddy, son of Venu Gopal Reddy, aged about 50 years, Hindu, residing at Door No.1/77, Kasanuru Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
27. K.Siva Sankar Reddy, son of Somi Reddy, aged about 50 years, Hindu, residing at Door No. 144/2, Kasanuru Village, Simhadripur am Mandal, YSR Kadapa District.
28. S. Mabu, son of Pakruddin, aged about 48 years, Footwear shop, Muslim, Shop situated at, Paragon mart, Pulivendula town and mandal, Kadapa District.
29. Ravulakollu Bibi, wife of Imam Basha, aged about 48 years, Muslim, Residing at Door No.122-2, Balapanur Village, Simhadipuram Mandal, Kadapa District.
30. M. Seshaiah Setty, Son of Pullaiah, aged about 55 years, Residing at Door No. 1- 122/1, Venkatam Palli Village, Yellanur Mandal, Ananthapur District.
31. Kasanuru Rama Linga Reddy, son of Erikala Reddy, Residing at Door 3/214, Kasanuru Village, Simhadripuram Mandal, YSR Kadapa District.
32. Bedadala Naga Rangeswara Reddy, son of Roshi Reddy, aged about 52 years, Hindu, Teacher, residing at Door No. Chawari Village, Simhadipuram Mandal, Kadapa District.
33. G. Obulesu, son of Obanna , aged about 50 years, Residing at Door No.1-101, Paidipalem Village, Simhadipuram Mandal, Kadapa District, Cell No.9908627798.
34. P.Babu Reddy, son of Chenna Reddy, aged about 50 years, Residing at Door No.12-101, Paidipalem Village, Simhadipuram Mandal, Kadapa District.
35. Shaik Mahaboob Basah @ Bugga ma Basha, son of Valli , aged about 45 years, Muslim, Residing at Door No.144-2, Buddayapalem Palem, 3rd street, Simhadipuram Village and Mandal, Kadapa District.
36. Hussien Bee, Wife of Rasool, aged about 75 years, Muslim, Residing at Door No.3/112 C, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
37. Munemma, Wife of Hotel Obulesu, aged about 55 years, Hindu, Residing at Door No.3/218, Near Bus stand, Simhadripuram Village and Mandal, YSR Kadapa District.
...Respondents/Creditors
NOTICE
Where as the petitioner filed the insolvency petition before the Honorable Principal Senior Civil Judge Court, Kadapa and the same is posted for your appearance on 29-09-2023, you are here by directed to appear before the Honorable Court at 10.30 a.m., in person or through your counsel, otherwise the petition may be decided in your absence.
//By Order of the Court//
G.MADAN MOHAN REDDY,
Advocates for the Petitioner,
Kadapa City.